# ఇంతకీ ఇదే జాతి??



రామినేని ఫణి

"ఏవండీ ఈ వార్త విన్నారా" అంటూ మా శ్రీమతి వంట గదిలోనుంచి వచ్చింది

ఏమిటే అన్నాను పేపరు చదువుకుంటూ

మన ఎదురింటి రామనాదంగారి కూతురు లతకి మూడో నెలట

ఎవరు చెప్పారు అన్నాను పేపరు మడుస్తూ

ఎవరైతేనేవండీ వీధి వీధంతా కొడై కూస్తుంది

అహా అన్నాను పేపరు మళ్లీ విప్పుతూ

ఇలాంటి విషయాలలో నాకు మహా చిరాకు పక్కింటి పంకజాక్షి లేచిపోయింది ఎదురింటి ఎల్లమ్మ మొగుడ్ని కొట్టింది అనే ఈ కబుర్లు అంటే నాకు మొదటినుంచి కోపం వాళ్ల పరిస్థితుల్లో వాళ్లు ఆ పని ఎందుకు చేసారో అని సమీక్ష చేయాల్సి వచ్చినపుడు ఒక్కోసారి మన అంచనా పొరపాటేనని కూడా అనిపిస్తుంది ఏ విషయమైనా నిర్ధారణగా తెలియకుండా నమ్మే అలవాటు నాకు లేదు

మొన్నీ మధ్య చౌదరిగా రబ్బాయితో తిరుగుతూ సినిమా హాలు దగ్గర కనిపించింది కడుపు రాదంటే ఎందుకురాదు అంది

సావిత్రి తొందరపడి మనం ఎవర్ని అనకూడదు నువ్వన్నదే అబద్ధం అయితే ఒకమ్మాయి జీవితంలో అనవసరంగా అపవాదు వేసిన వాళ్లమవుతాం ఇలాంటి మాటలు చెప్పేవాళ్లను కూడా మనం ప్రోత్సహించకూడదు అన్నాను మా శ్రీమతి ముఖం కొంచెం కోపంతో ముడుచుకుంది ఆమె ఉత్సాహం మీద నీళ్లు చల్లినట్లు అన్పించింది మూతి ముడుచుకొని లోపలికి వెళ్లిపోయింది తరువాత కాఫీ తీసుకు వచ్చి నాముందు బల్లమీద పెట్టి మౌనంగా వెళ్లిపోయింది

నేను కాఫీసిప్ చేస్తూ ఎదురింటి వంక చూసాను నాకు తెలిసినంతలో లత చాల ఒద్దికైన పిల్ల అమాయకురాలు తలవంచుకొని కాలేజికి వెళ్తుందే తప్ప తలఎత్తి వెలికివేషాలు వేసే గుణం ఆమెలో మచ్చుకు కూడా కన్పించదు ఆ కాలనీలో పదిహేను యిళ్లు వున్నాయి అందులో రామనాథం యిల్లు ఒకటి

కాఫీ తాగటం పూర్తి చేసి కప్పు సాసరు బల్లమీద-పెట్టాను నా కిష్టమైన పనామా సిగరెట్ వెలిగించాను పేపరు విప్పాను

ఇంతలో కాకులు గోలగోలగా అరవటం వినిపించింది తల ఎత్తి చూసాను కాకులు కరెంటు తీగెల మీదనుంచి ఎగురుతున్నాయి నేను గబగబ బయటికి వచ్చి చూసాను ఓ కాకిపిల్ల కరెంటు స్థంబం ప్రక్కనపడి వుంది అది చచ్చిపోయినట్లుంది పాపం కాకిపిల్ల తెలియక స్థంబం మీద వాలివుంటుంది స్థంబం ఎర్తై షాక్ కొట్టి చచ్చిపోయి వుంటుంది కాకులు గోల గోలగా అరుస్తున్నాయి వీధి వెంట వెళ్లే మనుష్యుల తల మీద కోపంగా తంతున్నాయి కాకి బాష వచ్చుంటే నాకు వాటి బాధ అర్థమయ్యేది నేను మళ్లీ లోపలికివచ్చి కూర్చున్నాను

ఇంతలో మా శ్రీమతి స్నానానికి నీళ్లు పెట్టాను అనేసరికి యిక లేవక తప్పిందికాదు అందులో ఆ రోజు ఆదివారం ఆఫీసులేదు

ఆ ఉదయం బజారుకు వెళ్లి వస్తున్నప్పుడు చౌదరిగారబ్బాయి సుదర్శనం మోటారుబైకు మీద దూసుకుంటూ వెళుతున్నాడు నాకు ఉదయం మా శ్రీమతి చెప్పిన విషయం జ్ఞాపకం వచ్చింది కుర్రాడు టక్ చేసుకుని నల్ల కళ్లద్దాలు పెట్టి మాంచి ఫోజులో బండి లాగిస్తున్నాడు కుర్రతనం వేగ-వంతంగానే వుంటుంది

ఇంతలో దారిలో నాకు ప్రకాశరావు కన్పించాడు ఆయన కాలేజీలో హిస్టరీ లెక్చరర్ రామనాదంగారి, యింటి ప్రక్కనే యిల్లు

మాష్టారు,మీకీ విషయం తెల్సా

ఏమిటి? అన్నాను

రామనాథం గారమ్మాయికి మూడో నెల పెళ్లి కాకుండానే ఈ కాలంలో ఆడపిల్లలు బరితెగించేస్తున్నారు

మీ కెవరు చెప్పారు అన్నాను

ఒకరు చెప్పాల్సిందేవిటండీ! కాలనీ కాలనీ అంతా అనుకుంటున్నారు

నేనేం మాట్లాడలేదు ప్రకాశం చెప్పుకు పోతున్నాడు

లత మా కాలేజీలోనే ఇంటర్మీడియట్ చదువుతుంది ఆ పిల్ల మగాళ్లతో మహా క్లోజ్‌గా వుంటుంది మన చౌదరి గారబ్బాయితో కలసి కాలేజి ఎగొట్టి సినిమాలు షికార్లు ఓహ్ వాళ్ల సరదాలకు అంతులేదు

ఒక లెక్చరర్ అట్లా మాట్లాడటం నాకు బాధ కలిగించింది నేను ముందుకు కదిలాను

వస్తాను మేష్టారు అంటూ ఆ వార్తను మరెవరికో అంటించటానికన్నట్లు గబగబా వెళ్ళిపోయాడు

నేను యింటికొచ్చాను రామనాదంగారి యింటి వంక చూసాను వరండాలో ఎవ్వరూ కనిపించలేదు రామనాదంగారు పరువుకు ప్రాణంపెట్టే వ్యక్తి ఆ కాలనీ అంతటిలో నిప్పునుకూడా కడిగేంత ఆచారవంతుడు వృత్తి పౌరోహిత్యం ఊర్లో పురోహితుడుగా ఆయనకు మాంచి డిమాండ్ వుంది శాస్త్రం తెల్సిన వ్యక్తిగా మంత్రాలు బాగా వచ్చిన వ్యక్తిగా ఆయనకు మంచి గుర్తింపు వుంది అలాంటి ఆయనకు ఎంత కష్ట మెచ్చిందో!

సాయంకాలం చిన్నాడు సంతోష్‌ను తీసుకొని పార్కుకు వెళ్ళాను వాడు అక్కడున్న పిల్లలతో కలిసి ఆటల్లో పడిపోయాడు ప్రశాంతంగా వుండటం కోసం నేను ఎప్పుడూ కూర్చొనే చివర బెంచీ మీద కూర్చున్నాను అక్కడ గోల తక్కువ చెట్లు పూల మొక్కలు ఆ చక్కటి పచ్చిక అక్కడ అందంగా ప్రకృతి వుంటుంది అందుకే నేనెప్పుడు పార్కుకి వెళ్ళినా ఆ బెంచీ మీద కూర్చుంటాను

యింతలో ఎవరో చిన్నగా ఏడుస్తున్నట్లు శబ్దం అయ్యింది నాకు కొంచెం దూరంలో పొదల్లో స్త్రీ పురుషులు కూర్చొని వున్నారు పాపం ఆ అమ్మాయి ఏడుస్తుంది

ప్లీజ్ లతా ఏడవకు నేను చెప్పినట్లు చెయ్యి ఎవరిదో మగ కంఠం

నావల్ల కాదు ఆ ఘోరం నేను చేయలేను

మరి ఎలా? మా నాన్న మన పెళ్ళికి ఒప్పుకోడు

మనం ఎక్కడికైనా వెళ్ళిపోదాం ఆడగొంతు

# ఇంతకీ ఇదే జాతి ?

నా పరిస్థితి అర్థం చేసుకో కొంచెం కాలం ఓపిక పట్టు

మళ్ళీ ఆమె వెక్కిళ్ళ శబ్దం

ఈ రోజు నాన్న యింట్లోనుంచి బైట కదలొద్దు అన్నారు నాన్నకు నా విషయం పూర్తిగా తెలిసింగి నీతో నాపెళ్ళి విషయం తేల్చుకోటానికేవచ్చాను

ప్లీజ్ లతా నన్ను క్షమించు నాకు ఉద్యోగం కూడాలేదు

నన్ను అన్యాయం చేయకు నన్ను పెళ్ళి చేసుకుంటానని మాట యిచ్చావ్

నిజమే

కొంచెం సేపు నిశబ్దం ఆమె బాదపడుతున్నట్లు వుంది

ఇదుగో ఈ డబ్బు తీసుకో!

ఛీ నీవింత నయవం .. ..వనుకోలేదు ఆఖరికి నన్ను నన్ను డబ్బుతో కొలుస్తున్నావన్నమాట

ఏదో విసిరికొట్టిన చప్పుడు ఆమె విసురుగా లేచి బయటికి వెళ్ళింది ఆమె వెడుతుండగా చూసాను ఆమె రామనాదంగారి కూతురు లత ఉప్పెనలా వస్తున్నదు ఖాన్ని ఉగ్గబట్టుకొని వెళ్ళిపోయింది

యింతలో సుదర్శనం బయటికి వచ్చాడు నాకు ఆ క్షణంలో అతన్ని చంపెయ్యాలన్నంత కోపం వచ్చింది కానీ నన్ను నేను కంట్రోలు చేసుకున్నాను

మనస్సు మహాబాదగా తయారైంది. యింటికి సంతోష్‌ను తీసుకొని వచ్చేశాను బోజనంచేసి పడక కుర్చీలో పడుకన్నాను రేడియోలో నుంచి ఏదో నాటకం ప్రసార మౌతుంది నా ఆలోచనలు లత

ఇటీవల విశాఖపట్నంలో శారదా ఫైన్ ఆర్ట్సు వార్షికోత్సవ సభకి ముఖ్య అతిదిగా వచ్చిన సూపర్ హీరోయిన్ జయసుధకు మెమెంటో బహూకరిస్తున్న కేంద్ర సెన్సార్ బోర్డు సభ్యుడు శ్రీ టి సుబ్బరామిరెడ్డి



చుట్టూ తిరుగుతున్నాయి

గడియారం తొమ్మిది గంటలు కొట్టి మౌనంగా వుండిపోయింది

ఇంతలో రామనాదంగారు ఆతృతగా వచ్చారు

మా అమ్మాయి లత మీ ఇంటికేమన్నా వచ్చిందా? అన్నారు

లేదు అన్నాను

కాలనీలో ఎక్కడాలేదు సాయంకాలం వాళ్ళ స్నేహితురాలింటికి వెళతానని బయల్దేరింది యింత వరకూ యింటికి రాలేదు ఆయన గాబరాగా వున్నాడు

అంటే లత యింటికి యింకా రాలేదన్న మాట పార్కు నుంచి యింటికి చేరలేదన్నమాట అయితే లత ఎక్కడకు వెళ్ళింది?

మీ చుట్టాలింటికి వెళ్ళిందేమో అన్నాను

దానికి బంధువుల యింటికి వెళ్ళే అలవాటులేదు దీనంగా అన్నాడు రామనాదం నిరాశతో బయటికి నడిచాడు కాలనీలో లైట్లు వేసి వున్నాయి

నేను వస్తున్నాను మాష్టారూ అన్నాను పాంట్ షర్ట్ వేసుకుని బయటికి నడిచాను మా శ్రీమతి వెళ్ళ వద్దన్నట్లు కళ్ళతో హెచ్చరించింది నేను లెక్క చేయలేదు

ఆ రాత్రి నేను రామనాదం ఊరంతా ఆటోలో తిరిగాం బస్టాండు రైల్వే స్టేషను పార్కులు అన్నీ తిరిగాం బంధువుల యిళ్ళన్నింటిని తిరిగాం అందరికి లత కనిపించటం లేదనే హాట్ న్యూస్ తెలిసిపోయింది పన్నెండింటికి నీరసంగా యింటికి చేరుకున్నాం కాలనీ వాళ్ళంతా మేలుకొని మాకోసం ఎదురు చూస్తున్నారు లత యింటికి రాలేదు ప్రకాశం లెక్చరర్ వచ్చి

లత దొరికిందా? అని అడిగాడు

రామనాదంగారు ముఖం వివర్ణమై పోయింది ఆయన బాదతో యింటిలోకి వెళ్ళారు ఆయన భార్య చిన్న కొడుకు ఆతృతగా చూస్తున్నారు భర్త ముఖం చూడగానే ఆమెకు పరిస్థితి అర్థం అయింది ఆమె కళ్ళల్లో కన్నీళ్ళు తిరిగాయి


ఏమై ఉంటుందో! చౌదరిగారబ్బాయి యింటికి వెళ్ళక పోయారా?

ఓ అండాళమ్మగారి అవాకు

పార్కులూ రైల్వే స్టేషన్లు వెతికారా? మరో సుబ్బారావు అన్నాడు

వయసొచ్చిన ఆడపిల్ల అర్థరాత్రిదాకా యింటికి రాలేదంటే పెద్ద కదే వుంటుంది వనజాక్షి వాక్కు

నేను వెనక్కి తిరిగి నిప్పులు చెరిగే కళ్ళతో చూసాను అందరూ మౌనంగా వాళ్ళ వాళ్ళ యిళ్ళల్లోకి వెళ్ళి పోయారు తలుపులు బిగించుకున్నారు కూతురు కనపడకుండా పోయేసరికి వీళ్ళకు రామనాదం పట్ల సానుభూతి కూడాలేదు కాకుల్లా పొడుస్తున్నారు లోకం ఎంత విచిత్రమైనది



# ధర్మపథం

## హనుమంతునకాపేరెలావచ్చింది?

రామ భక్తుడైన వానరోత్తమునికి ఆంజనేయుడు మారుతి హనుమంతుడు అనే పేర్లు ప్రసిద్ధంగా ఉన్నవి అంజనా పుత్రుడైనందున ఆంజనేయుడైనాడు వాయుదేవుని అనుగ్రహం వల్ల కలిగినందున మారుతి అయినాడు హనుమంతుడనే పేరు ఎలా వచ్చిందని కొందరు ప్రశ్నించవచ్చును దానికి సమాదానంగా ఈ విషయాన్ని గ్రహించాలి

ఆంజనేయుడు పుట్టిన వెంటనే ఎర్రని పండని భ్రాంతిపడి సూర్యుణ్ణి పట్టుకున్నాడు అది సూర్య గ్రహణ సమయమైనందున సూర్యుణ్ణి పట్టుకొనుటకు రాహువక్కడికి వచ్చి తనకంటె ముందుగా మరొకడు వచ్చి సూర్యుణ్ణి పట్టినందుకు ఆశ్చర్య పడ్డాడు నోరు కాలినందున మారుతి సూర్యుని విడిచి నల్లని పండనుకొని రాహువును పట్టుకొన బోయాడు రాహువు బయపడి పారిపోయి ఇంద్రుణ్ణి సమీపించి నీవు చేసిన నియమాన్ననుసరించి నేను సూర్యుణ్ణి పట్టబోగా అక్కడ మరొక రాహు వున్నాడు ఇది ఎలా జరిగింది? అని అడిగాడు వెంటనే యింద్రుడువచ్చి కోపించి ఆంజనేయుని హనువుపై తన వజ్రాయుదాన్ని ప్రయోగించాడు కొండలను పిండి చెయ్య గల ఆ వజ్రాయుదపు దెబ్బకు ఆంజనేయుని హనువు – దౌడ – చెక్కు చెదరలేదు కాని మారుతి మూర్ఛపోయాడు అప్పుడు వాయుదేవుడు అతణ్ణి తీసుకొని ఒక పర్వతగుహ లోనికి పోయి లోకాలలోని వాయువును – ఇంద్రునిపై కోపంతో స్తంబింప జేశాడు ప్రజలంతా ఉక్కిరి బిక్కిరి అయి కొన ఊపిరితో ఉండవలసి వచ్చింది ఈ ప్రమాదాన్ని చూచి ఇంద్రుడు బ్రహ్మ వద్దకు పోయి మొర పెట్టుకున్నాడు బ్రహ్మ ఇంద్రాదులతో వాయు దేవుడున్న గృహ వద్దకు వెళ్ళాడు అతడు బ్రహ్మను గౌరవించాడు ఏడీ ! నీ కొడుకును తీసుకొనిరా అని అడగగా అతడు ఆంజనేయుణ్ణి తెచ్చి బ్రహ్మకు అప్పగించాడు బ్రహ్మ అతణ్ణి తొడపై ఉంచుకొని శరీరం నిమురగా ఆంజనేయుడు మూర్ఛ నుండి తేరుకొన్నాడు వాయుదేవుడూ పరమానంద భరితుడై లోకమంతటా వాయువు సంచరించేట్లు చేశాడు లోకోపద్రవం తప్పి పోయింది

బ్రహ్మదేవుడు ఆంజనేయునికి అపారమైన బలశక్తులూ చిరాయుస్సు వరాలుగా ఇచ్చాడు ఇంద్రుడు నీ హనువు వజ్రాయుదం వల్ల కూడా చెక్కు చెదరలేదు కావున నీకు హనుమంతుడనే పేరు ప్రసిద్ధమై ఉంటుంది ఇక మీద వజ్రాయుదం వల్ల ఎట్టి బాదా కలగదు అని ప్రశంశా పూర్వకంగా వరం ఇచ్చాడు అందువల్లనే ఆంజనేయునికి హనుమంతుడనే పేరు వచ్చింది అంతే కాదు అతనికి ఉన్న ఇతర నామములకంటె హనుమంతుడనే పేరే ఎక్కువగా వ్యాప్తి లోనికి వచ్చింది

–బులుసు వెంకటరమణయ్య

# ఇంతకీ ఇదే జాతి ?

నేను ఇంట్లోకి వెళ్ళాను మా శ్రీమతి ఏదో పత్రిక చదువు కుంటోంది

మీ కెందుకండీ ఆ శ్రమ వాళ్ళు ఎప్పుడో లేచిపోయి వుంటారు అని అన్నది

సావిత్రి గట్టిగా అరిచాను

బహుశా ఎప్పుడు అలా అరిచి వుండనేమో! సావిత్రి బయపడింది

తొందపడి మాట్లాడకు ఆ తరువాత నువ్వే బాధ పడతావు

ఏం అలా అన్నారు అంది

లత లేచి వెళ్ళి పోలేదు

మీ కెలా తెలుసు అంది

తెలుసు యింకేం అడక్కు అన్నాను బాధతో వెళ్ళి పక్క మీద వాలిపోయాను

మరునాడు ఉదయం వీధిలో ఏదో గోల అవుతుంటే మెలుకువ వచ్చింది యింకా పూర్తిగా తెల్లవారలేదు మా శ్రీమతి తలుపు తెరిచి బయట నిలబడివుంది నేను ఏమిటి అన్నట్లు బైటకు వెళ్ళాను కాలనీ అంతా లైట్లు వేసి వున్నాయి ప్రకాశ రావు సుబ్బారావు వనజాక్షి ఆండాళమ్మ అందరూ నిలబడి వున్నారు

ఏమిటి అన్నాను

లత శవం బావిలో దొరికిందట మా శ్రీమతి చెప్పింది నేను దిమ్మెర పోయాను కాలనీ చివర వున్న బావిలో నీళ్ళు తోడుకోటానికి వచ్చి చూస్తే శవం బావిలో తేలుతోందట నేను గబగబా బావి దగ్గరకు వెళ్ళాను ఎవరో దిగి మంచం ద్వారా లత శవం బయటికి తీస్తున్నారు రామనాదంగారు ఏడుస్తూ ఒక వైపు నిలబడి పోయి వున్నారు ఆయన బార్య బాధను దిగమ్రింగుకుంటుంది

శవాన్ని బయటకు తీసారు నీరు తాగేసి ఉబ్బి వుంది అంటే పార్కు నుంచి సరాసరివచ్చి బావిలో పడింది అన్నమాట యింట్లో వాళ్ళకు వీదిలో వాళ్ళకు మొహం చూపించలేక ఈ దారుణాన్ని పాల్పడిందన్నమాట లత నా కళ్ళల్లో కన్నీరు తిరిగింది

నేను కాలనీలో వాళ్ళందరి వంక చూసాను వాళ్ళ సిగ్గుతో తలవంచుకున్నారు అందరూ మౌనంగా వున్నారు

మమ్మల్ని అన్యాయం చేసావామ్మా లోకానికి మాకు ముఖం చూపించలేక నిన్ను నీవు శిక్షించు కున్నావామ్మా రామనాదం బార్య ఏడుస్తుంది నేను మౌనంగా అక్కడ నుంచి వచ్చేసాను తెల్లారి పోయింది మా శ్రీమతి కూడా ఏం మాట్లాడలేదు నాకు హటాత్తుగా ఉదయం జరిగిన సంగతి జ్ఞాపకం వచ్చింది

తమ జాతిలో ఒక కాకి పిల్ల కరెంటు షాకువల్ల చచ్చిపోతే ఆ కరెంటు కనిపెట్టిన మనుష్యుల్ని కాళ్ళతో తన్నాయి కాకులు అదే మన సమాజంలో ఓ అమాయకురాలు ఓ మోసగాడి మోసానికి బలై పోతే ఆ పిల్లనే కాకుల్లా పొడుస్తారు త కుటుంబాన్ని చిత్రవద చేస్తారు అదే సమాజం మోసం చేసిన మగవాడ్ని ఒక్క మాట కూడా అనదు వీళ్ళందరు కలసి వాడ్ని నిలేసి అన్యాయం జరిగిన అమ్మాయికి న్యాయం జరిగేట్లు చెయ్యొచ్చు కాని మనుషులు కాకులు కూడాకాదు కాకులైతే కనీసం అన్యాయం చేసిన వాడిమీద కలిసి కట్టుగా తిరగ బడతై ఇంతకీ యిదే జాతి! □